# మతం

దేవులపల్లి కృష్ణశాస్త్రిగారి మనసుకి హత్తుకునే రచన ఒకటి చూద్దామా ఇప్పుడు.

*నారాయణ, నారాయణ*
*అల్లా! అల్లా!*
*నా పాలిటి తండ్రీ నీ పిల్లల మేమెల్ల!*

*మత మన్నది నా కంటికి మసకైతే*
*మత మన్నది నీ మనసుకి మబ్బైతే*
*మతం వద్దు, గితం వద్దు*
*మాయా మర్మం వద్దు*
*నారాయణ, నారాయణ*
*అల్లా! అల్లా!*
*నా పాలిటి తండ్రీ నీ పిల్లల మేమెల్ల!*

*ద్వేషాలూ రోషాలూ తెచ్చేదే మతమైతే,*
*కలహాలూ కక్షలు కలిగించేదే గతమైతే,*
*మతం వద్దు, గతం వద్దు,*
*మారణహోమం వద్దు,*



మాగంటి వంశీ మోహన్ www.maganti.org contact@maganti.org

PDF created with pdfFactory trial version www.pdffactory.com

నారాయణ, నారాయణ
అల్లా! అల్లా!
నా పాలిటి తండ్రీ నీ పిల్లల మేమెల్ల!

మతమన్నది గాంధీ జీవితమయితే,
మతమన్నది లోకానికి హితమయితే,
హిందువులం ముస్లిములం
హిందువులం క్రైస్తవులం
అందరమూ సోదరులం
అందరమూ మానవులం
నారాయణ, నారాయణ
అల్లా! అల్లా!
నా పాలిటి తండ్రీ నీ పిల్లల మేమెల్ల!

Keywords: dEvulapalli kRishNa SAstri gAri rachanalu, dEvulapalli vAri kavitalu, matam, nArAyana nArAyaNa allA allA , matam vaddu mAraNahOmam vaddu



PDF created with pdfFactory trial version www.pdffactory.com